ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.6 : కనిష్ఠం 19.4
కామారెడ్డి జిల్లా వార్తలు
5
గురువారం 21 ఆగస్టు 2025

సౌత్ క్యాంపస్‌లో సెమిస్టర్ పరీక్షలు

భిక్కనూరు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో పీజీ సెమిస్టర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం రెండవ సెమిస్టర్ పరీక్షను నిర్వహించగా 170 మంది విద్యార్థులకు గానూ 163 మంది విద్యార్థులు హాజరు అయ్యారని పీఆర్వో సరిత తెలిపారు. పరీక్ష గదులను సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు.



ఉత్సవ కమిటీలు.. జర జాగ్రత్త!

- విగ్రహాల తరలింపు.. మంటపాల ఏర్పాటులో ఏమరుపాటు వద్దు
- ఆందోళన కలిగిస్తున్న వరుస ప్రమాద ఘటనలు
- నియమ, నిబంధనలు పాటించాలి
- విద్యుత్ కనెక్షన్ల విషయంలో అప్రమత్తత అవసరం

కామారెడ్డి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి వేడుకలకు ఉత్సవ కమిటీలు సిద్ధమవుతున్నాయి. జిల్లాలో గత సంవత్సరం సుమారు 1200 విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ యేడాది ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. వినాయక చవితి వేడుకల్లో అజాగ్రత్తగా ఉంటే అడుగడుగునా ప్రమాదాలు పొంచి ఉంటాయి. మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో శోభాయాత్ర రథానికి తీగలు తగిలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం హైదరాబాద్‌లోని పాతబస్తీ బండ్లగూడలో వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి చెందారు. కామారెడ్డి జిల్లాలోని పల్వంచ మండలం ఆరేపల్లి స్టేజీ వద్ద వినాయక విగ్రహం తీసుక వస్తుండగా విద్యుత్ తీగలు తగిలి యువకుడొకరు దుర్మరణం పాలయ్యాడు.

మండపాల నిర్మాణంలో జాగ్రత్త చర్యలివే ..

- మండపాల నిర్మాణాన్ని మండలిల సభ్యులు విశాల ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలి
- తడికెలు, గుడ్డలకు బదులుగా అస్‌బెస్టాస్ రేకులతో ఏర్పాటు చేసుకోవడం ప్రయోజనకరం. వీటి మూలంగా అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గుతుంది. వర్షానికి విగ్రహాలు తడువకుండా ఉంటాయి. నిర్వాహణ వ్యవస్థ మెరుగ్గా ఉంటుంది.
- రద్దీ అధికంగా ఉండే మండపాల వద్ద కాలనీవాసులు, భక్తులు దర్శించుకొని వెళ్లేలా విశాలంగా బారులు ఉండాలి.
- విద్యుత్ అవసరాల కోసం వినియోగించే పరికరాలు, తీగలు ఇతరత్రా వస్తువులన్నీ ఐఎస్‌ఐ మార్కు కలిగిన వాటినే వినియోగించాలి. అతుకులు లేకుండా చర్యలు తీసుకోవాలి
- దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేసి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి

విగ్రహాల తరలింపులో తస్మాత్ జాగ్రత్త

- వినాయక విగ్రహాల తరలింపు మార్గాల్లో విద్యుత్ తీగలను పరిశీలిస్తూ ముందుకు వెళ్లాలి
- వినాయక విగ్రహాలను దింపేటపుడు, మండపాల్లోకి తీసుకవెళ్లేటప్పుడు (మిగతా 8వ పేజీలో)

ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- రాజేష్‌చంద్ర, ఎస్పీ



వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లాలో వినాయక మండప నిర్వహణకు మండపాల నిర్వాహకులు తెలంగాణ పోలీసుశాఖ పోలీసుపోర్టల్.టీఎస్‌పోలీసు.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలి. మండపానికి సంబంధించిన సమాచారం ద్వారా అవాంచనీయ సంఘటనలు జరగకుండా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని తెలిపారు. డీజేలను పూర్తిగా నియంత్రించడంతో పాటు రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు వినియోగించకూడదని సూచనలు జారీ చేశాం.



నిజాంసాగర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

అలుగు దూకుతున్న పోచారం ప్రాజెక్ట్

కళ్యాణి నుంచి నీటి విడుదలవుతున్న నీరు

జలసిరులు

- జిల్లాలో జలకళను సంతరించుకున్న చెరువులు, ప్రాజెక్టులు
- జిల్లాలో అలుగు దూకుతున్న 850 చెరువులు
- వంద శాతం నిండిన 300 చెరువులు
- నిండుకుండలా నిజాంసాగర్, కౌలాస్ ప్రాజెక్టులు
- కళ్యాణి రిజర్వాయర్ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల
- మత్తడి దూకుతున్న సింగీతం, కామారెడ్డి పెద్దచెరువులు

కామారెడ్డి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రధాన ప్రాజెక్టులలో, చెరువుల్లో, వాగుల్లో జలసవ్వడి నెలకొంటుంది. పట్టణాలు, మారుమూల గ్రామాలు ఎటు చూసినా చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ సీజన్‌లో ఆలస్యంగానైన వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో ప్రాజెక్టులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండుకోవడం విశేషం. ఆయా ప్రాజెక్టులు, చెరువుల కింద ఆయకట్టు రైతులకు జలసిరులుగా భరోసానిస్తున్నాయి. వానాకాలం పంటలకే కాకుండా వచ్చే యాసంగి సీజన్‌కు సైతం సాగునీటి ఢోకా లేనట్టే. నిజాంసాగర్, కౌలాస్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండాయి. ఈ రెండు ప్రాజెక్టులలోకి వరద నీరు వచ్చి చేరుతుండడంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. పోచారం ప్రాజెక్ట్ సైతం నిండి అలుగు దూకుతుండడంతో ఆయకట్టు పంటలకు సాగునీటిని విడుదల చేశారు. కళ్యాణి, సింగీతం రిజర్వాయర్‌లు సైతం పూర్తిగా నిండడంతో గేట్లు ఎత్తి నిజాంసాగర్ వరద కాలువలోకి నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో పాటు జిల్లాలోని సుమారు 850లకు పైగా చెరువులు నిండడమే కాకుండా అలుగు దూకుతున్నాయి. మిగితా చెరువులు 100 శాతం నిండినట్లు నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు.

అలుగు దూకుతున్న 850 చెరువులు

జిల్లాలో ఎడతెరపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలసవ్వడి నెలకొంటుంది. చెరువుల్లోకి భారీగా వరద వచ్చి చేరుతుండడంతో నీటితో కళకళాడుతున్నాయి. జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, నిజాంసాగర్ నీటి పారుదలశాఖ డివిజన్‌ల పరిధిలో మొత్తం 1515 చెరువులు ఉన్నాయి. ఈ చెరువుల కింద సుమారు 96 వేల ఆయకట్టు ఉంది. వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో 850 చెరువులు ఇప్పటికేపూర్తిగా నిండుకుని అలుగు దూకుతున్నాయి. మరో 300 చెరువులు వందశాతం నిండుకున్నాయి. 75 నుంచి 50 శాతం 365 చెరువులు నిండాయి. ఈ చెరువుల ఆయకట్టు కింద వేల ఎకరాల్లోనే పంటలు సాగవుతున్నాయి. ఈ చెరువులు నిండడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం పంటల సాగుకే కాకుండా యాసంగి పంటలకు సైతం సాగు నీరు అందే అవకాశం ఉంటుందని రైతులు భరోసా వ్యక్తం చేస్తున్నారు.

నిండుకుండలా నిజాంసాగర్.. కౌలాస్ ప్రాజెక్టులు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలకు వరప్రదాయినిగా ఉన్న ప్రధాన జలాశయం నిజాంసాగర్. ఈ ప్రాజెక్ట్ ద్వారా కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్, బిచ్కుంద, బాన్సువాడ, నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలతో పాటు నిజామాబాద్ జిల్లాలో సుమారు 2.08 లక్షల ఎకరాలకు పైగా సాగునీటిని అందిస్తోంది. ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో ఉమ్మడి జిల్లాల రైతాంగానికి రెండు సీజన్‌ల నీటిని అందించనున్నారు. ప్రస్తుతం ప్రాజెక్ట్‌లోకి 75 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది. దీంతో ప్రాజెక్ట్ 16 గేట్లు ఎత్తి దిగువకు 75వేల క్యుసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15.667 టీఎంసీలలో నీరు నిల్వ ఉంది. అదేవిధంగా కౌలాస్ ప్రాజెక్ట్ సైతం పూర్తిగానిండింది. ఈ ప్రాజెక్ట్‌లోకి 2164 క్యూసెక్కుల వరద వస్తుంది. ఈ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి దిగువకు 1747 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పూర్తిస్థాయి నీటిమట్టం 1.152 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1.232 టీఎంసీలలో నీరు నిల్వ ఉంది. కౌలాస్ ప్రాజెక్ట్ కింద 9వేల ఆయకట్టు ఉంది.

(మిగతా 8వ పేజీలో)



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

విద్యార్థులు పారిశుధ్య పనులు నిర్వహించాలి

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

తాడ్వాయి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): డెంగ్యీ, డయేరియా లాంటి వ్యాధులు వ్యాపించకుండా పారిశుధ్య కార్యక్రమాలను పగడ్బంధీగా నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని సంతాయిపేట గ్రామంలో నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి నిలువ ఉన్న నీటిని డబ్బాల నుండి పార బోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన ఎక్కడ పడితే అక్కడ నీరు నిల్వ ఉండే అవకాశం ఉన్నందున పంచాయతీ సిబ్బంది జాగ్రత్తగా నీరు నిలువ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీరు బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నీరు బయటకు వెళ్లే అవకాశం లేనిచోట ఆయిల్ బాల్స్ వేయాలని, దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయాలని, డ్రైనేజీలలో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఎంపీడీవో సాజిద్ అలీ, తహసీల్దార్ శ్వేత, ఎంపీఓ సవిత రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

దేశంలో టెక్నాలజీ రంగాన్ని తెచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదే..



రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు

కామారెడ్డిటౌన్, ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): దేశంలో నూతన టెక్నాలజీ రంగాన్ని తెచ్చిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ దేనని డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆధునిక టెక్నాలజీ రంగాన్ని తీసుకువచ్చినందునే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు. అలాగే గ్రామాల అభివృద్ధి కోసం ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకే వచ్చేవిధంగా రాజీవ్‌గాంధీ కృషి ఫలితమేనన్నారు. రాజీవ్‌గాంధీ సేవలను భారతదేశంలో ఉన్న ప్రతి ఒక పౌరుడు మర్చిపోలేదన్నారు. రాజీవ్‌గాంధీని స్ఫూర్తిగా తీసుకొని యువత అన్ని రంగాల్లో ముందుకు పోవాలన్నారు. జవహర్‌రోజ్‌గార్ యోజన పథకాన్ని గ్రామ గ్రామానికి తెచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదేనన్నారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించి యువతకు ఆదర్శంగా నిలిచాడన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నేరుగా ఢిల్లీ నుంచి గ్రామాల వరకు నిధులను తెచ్చి అభివృద్ధి పథకాల కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఐటీరంగాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది యువతి,యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పుట్నాల శ్రీనివాస్, తేజపు ప్రసాద్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

స్వేరోస్ నెట్‌వర్క్‌వైస్ చైర్మన్‌కు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శ

దోమకొండ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): దోమకొండ మండల కేంద్రానికి చెందిన స్వేరోస్ నెట్‌వర్క్ వైస్ చైర్మన్ దేవరగట్టు బాలప్రసాద్ తల్లి ఇటీవల మృతిచెందగా ఆయనను స్వేరోస్ ఫౌండర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాలప్రసాద్ తల్లి చిత్రపటానికి ప్రవీణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ చైర్మన్ మామిడాల ప్రవీణ్‌కుమార్, దుర్గయ్య, సభ్యులు బాల్‌రాజు, లక్ష్మణ్, కర్రోల రాజు, బాబు నాయక్, పాత రాము, మురళి, తమ్మడి రాజు, బట్ట రాములు, సాయితేజ, రవీందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

భారతీయ కిసాన్ సంఘ్ రైతు శిక్షణా తరగతులు

లింగంపేట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో ఈనెల 22న భారతీ య కిసాన్‌సంఘ్ ఆధ్వర్యంలో రైతు శిక్షణా తరగ తులను ఏర్పాటు చేసినట్లు సంఘ్ మండల ప్రధాన కార్యదర్శి రాజాగౌడ్ తెలిపారు. శిక్షణా తరగతులకు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు క్రియాశీల సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కన్న తల్లిని హత్య చేసిన కొడుకు

- ఎనిమిది నెలల తరువాత కేసును ఛేదించిన పోలీసులు

నాగిరెడ్డిపేట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కన్నతల్లిని కొడుకే హత్య చేసి ప్రమాదవశాత్తు జారిపడి తన తల్లి చనిపోయినట్టు గ్రామస్థులను, పోలీసులను నమ్మించి కేసు నుంచి తప్పించుకున్నాడు. కాగా ఎనిమిది నెలల అనంతరం కొడుకు పైనే అనుమానం వచ్చిన పోలీసులు కేసును తిరగదోడి నిజాన్ని బయటికి తీసి కన్నా కొడుకే తన తల్లిని హత్య చేసినట్టు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి స్థానిక ఎస్సై భార్గవ్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. తాండూర్ గ్రామానికి చెందిన చాకలి రాజు తన తల్లి జమున(45)ను జనవరి 9న ఆమె బహిర్భూమికి వెళ్లగా ఆమెను బండపై తోసి హతమార్చాడు. దీనిని ప్రమాదవశాత్తు జరిగిన మరణంగా గ్రామస్థులను, పోలీసులను నమ్మించి కేసు నమోదు చేయించాడు. కాగా మండలంలోని ఆత్మకూర్ గేటు వద్ద ఇటీవల చోటు చేసుకున్న హత్యాయత్నం కేసులో గత నెల 29న చాకలి రాజుతో పాటు మరో నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై తెలిపారు. హత్యాయత్నం కేసుకు సంబంధించి సీన్ కన్‌స్ట్రక్షన్ కోసం ఈనెల 18న చాకలి రాజుతో పాటు మరో ముగ్గురు నిందితులను ప్రిజినల్ ట్రయల్ వారెంట్ (పీటీ వారంట్) ద్వారా అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. విచారణలో చాకలి రాజు తన తల్లి జమునను ఇన్సూరెన్స్ డబ్బుల కోసం హత్య చేసినట్టు ఒప్పుకున్నట్టు ఎస్సై తెలిపారు. తన తల్లి పేరిట ఆరు పాలసీలకు సంబంధించి రూ.80లక్షలు ఇన్సూరెన్స్ చేయించినట్టు తెలిపారు. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం తన తల్లి జమునను కొడుకు రాజు హత్య చేసినట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు రాజుతో పాటు హత్యాయత్నం కేసులో ఉన్న మరో ముగ్గురు నిందితులను బుధవారం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



బంజారా గ్రామం వద్ద నీట మునిగిన పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

నాగిరెడ్డిపేట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో మంజీరా వరద నీటితో వరి పంటలు ముంపునకు గురై పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించి వారిని ఆదుకుంటామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. ఆయన బుధవారం మంజీరా నీటి వల్ల మండలంలో ముంపునకు గురైన గ్రామాల్లో పర్యటించారు. మండలంలోని చీనూర్, బంజారా, వెంకంపల్లి తదితర గ్రామాల్లో ముంపునకు గురైన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల, సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో మంజీరా నదిలో భారీగా వరద నీరు రావడంతో మంజీరా నది పరివాహక ప్రాంత ంలో మండలంలో సుమారు 15 వందల నుంచి 2 వేల ఎకరాల వరకు పంటలు నీట మునిగాయని ఆయన తెలిపారు. మండలంలో పంటలు నీట మునిగిన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి ఆదివారం రాత్రి నుంచే నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తించి దిగువకు నీటిని విడు దల చేయించినట్టు ఆయన తెలిపారు. నీటి మునిగిన పంటలు వెంటనే నీటి నుంచి తేలడానికి బుధవారం నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి 75 వేల క్యూసెక్కుల నీరు కిందికి విడుదల చేస్తుండగా దానిని నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులతో మాట్లా డి లక్షా క్యూసెక్కుల నీటిని విడుదల చేయి ంచినట్టు ఆయన తెలిపారు. నీట మునిగిన పంటల నుంచి 24 గంటల్లో నీరు వెళ్లిపోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. పంటలు నీట మునిగిన రైతులు ఎలాంటి దిగులు చెందొద్దని ఆయన భరోసా ఇచ్చారు. నీట మునిగి పంట నష్టపోయిన రైతుల వివరాలను అధికారుల ద్వారా సేకరించి పంట నష్టపోయిన రైతు లకు నష్ట పరిహారం అందించి ఆదుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, ఎల్లారెడ్డి ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు, స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఏవో సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే కాళ్లు మొక్కిన మహిళ రైతు



చీనూర్‌లో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు కాళ్లు మొక్కుతున్న మహిళా రైతు

నాగిరెడ్డిపేట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మంజీరా నీటితో వరి పంటలు నీట మునిగి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఓ మహిళా రైతు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కాళ్లు మొక్కింది. బుధవారం మండలంలోని చీనూర్ గ్రామంలో మంజీరా నీటి వల్ల నీట మునిగిన పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. దీంతో గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను కలిసిన మహిళా రైతులు తమ పంటలు నీట మునిగాయని, తమను ఆదుకోవాలని మహిళా రైతులు ఎమ్మెల్యేను వేడుకున్నారు. గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు ఎమ్మెల్యే కాళ్లపై పడి తమను ఆదుకోవాలని వేడుకుంది. దీంతో తాను మంజీరా నది వరద తగ్గేందుకు అధికారులతో గంటకుపైగా సమీక్షిస్తున్నానని, నీరు తగ్గాక అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు వారికి నచ్చ చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు తప్పకుండా ఆదుకుంటామని ఎమ్మెల్యే మహిళా రైతులకు భరోసా ఇచ్చారు.

23న ఎల్లారెడ్డికి మందకృష్ణ మాదిగ



లింగంపేట, అగస్ట్ 20 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 23న ఎల్లారెడ్డికి ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వస్తున్నారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పీ ఎస్ మండల అధ్యక్షుడు పోచయ్య కోరారు. బుధవారం లింగంపేట మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పోచయ్య, ఉపాధ్యక్షునిగా అల్లూరి, ప్రధాన కార్యదర్శిగా సాయిలు, కోశాధికారిగా సాయిలు సలహాదారులుగా రాజులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల సంఘం మాజీ అధ్యక్షుడు గంగారాం, భూపతి, ఆశయ్య, రాజు, అగమయ్య, వెంకట్, సంజీవులులతో పాటు నాయకులు ఉన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భిక్కనూరు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రతీ బుధవారం నిర్వహించే కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటి వైద్యుడు రవీందర్ తెలిపారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నిర్వహించిన వైద్య శిబిరంలో 42మందికి ఆయన కంటి పరిక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా కామారెడ్డి జిల్లా ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

పాడిపంటలు సమృద్ధిగా పండాలి



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

బోధన్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని బోధన్‌లోని కందారి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం కందారి మైసమ్మ ఆలయ 21వ వార్షికోత్సవం సందర్భంగా మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం నింపి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉద్మీర్ నరసింహ, సిద్ద విజయ్, శ్రీకాంత్, నితిన్, శ్రీకర్, కే.లక్ష్మణ్, మాసుల సురేష్, ఉద్మీర్ సాయిలు, సాయిలు,పోతయ్యలతో పట్టణ ప్రముఖులు, మున్నూరు కాపు కుల సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సాలూర,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): సాలూర మండలం పత్తేపూర్ గ్రామంలో బుధవారం మహలక్ష్మి, పోచమ్మ విగ్రహాలు ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ లావణ్య దంపతులు మరియు పోలీస్ పటేల్ వెంకట్ పటేల్‌లు ప్రత్యేక పూజలు చేశారు. యజ్ఞాలు, హోమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గంగాధర్, శంకర్, దత్తాత్రి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఆటోల పట్టివేత



పోలీస్ స్టేషన్‌లో ఉంచిన ఆటోలు

ఎడపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంంలోని బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారి గుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఏడు ఆటోలను, ఒక వ్యానును బుధవారం ఎడపల్లి పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలకు నామ మాత్రపు జరిమానా వేయడంతో ఆటోవాలా ఇసుక మాఫియా పెట్రేగిపోతుంది. పోలీసులు, రెవెన్యూ అధికారులు చుట్టం చూపుగా అప్పుడప్పుడు ఇలా పట్టుకుని అలా వదిలేస్తున్నారు. ఇలా ప్రతి రోజు పదుల సంఖ్యలో ఆటోలలో ఇసుక అక్రమంగా రవాణా అవుతున్న అప్పుడప్పుడు పట్టుకున్న ఆటోల విషయాలను మీడియాకు వెల్లడించడానికి పోలీసులు వెనుకడుగు వేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఆటోలపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రెంజల్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): మండలంలోని నీలా గ్రామ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొన్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. బుధవారం సాయంత్రం హంగర్గ శివారు నుంచి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నీలా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను నీలా గ్రామ శివారులో పట్టుకుని ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు ఓనర్‌పైన కేసు నమోదు చేసి తదుపరి విచారణకు మైన్స్ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

బెల్టుషాపులో చోరీ

ఆలూర్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): ఆలూర్‌మండలంమిర్ధాపల్లిలో ఉన్నబెల్టు షాపులో దొంగలు చోరీకి పాల్పడ్డారు. మంగళవారం రాత్రిషాపును మూసివేసి ఉదయం 7గంటలకు వెళ్లి చూసే సరికి తెరిచి ఉండడంతో విస్తుపోయిన షాపుయజమాని ఇందులో 28వేల నగదు, రూ.10వేల వస్తు వులు పోయినట్లుగా నిర్ధారించుకొని పోలీస్‌లకు సమాచారం ఇచ్చి సీసీటీవీ పుటేజిని పోలీస్‌లకు అందిచినట్లుగా షాపు యజమాని భాస్కర్ తెలిపారు.

మొరం తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

మోస్రా,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): మండలంలోని చేనెంబర్ తాండ దుబ్బ అటవీ ప్రాంతంలో అక్రమ మొరం రవాణా చేస్తున్న టిప్పర్ పట్టి వర్ని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు మోస్రా తహసీల్దార్ బి.రాజశేఖర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మొరం కాని ఇసుక గాని అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాజశేఖర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మొరం ఇసుక కావాలంటే సంబంధిత అధికారుల పర్మిషన్ తీసుకోవాలని మొరం మాఫియా చేస్తున్న వారు మాయమాటలు చెప్పి ఇందిరమ్మ ఇళ్ల పేరిట మొరం తరలిస్తూ లబ్దిదారులు వచ్చి వాళ్లకు అనుకూలంగా మాట్లాడవద్దని అవసరం ఉన్న వారు అనుమతి తీసుకుంటే సహకరిస్తామని ఆయన అన్నారు.

రాంపల్లి అటవీ ప్రాంతంలో మహిళా హత్య



చిన్నక్క(ఫైల్)

లింగంపేట, అగస్ట్ 20 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండల కేంద్రంలోని మత్తడికింది పల్లెకు చెందిన చిన్నక్క(41)ను మండలంలోని రాంపల్లి అటవి ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి హత్య చేసినట్లు ఎస్సై దీపక్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఈనెల 5న మత్తడికింది పల్లెకు చెందిన ఇరగదిండ్ల చిన్నక్క కనబడుట లేదని పిర్యాదు రావడంతో మిస్సింగ్ కేసును నమోదు చేసినట్ల ఎస్సై తెలిపారు. బుధవారం రాంపల్లి అటవి ప్రాంతంలో మహిళా మృతదేహం ఉందని సమాచారం అందగా మిస్సింగ్ కేసు పెట్టిన వారి బంధువులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి చూసి చిన్నక్కగా గుర్తించారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి హత్య చేసినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తూ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎమ్మార్పీఎస్ సన్నాహక సభను విజయవంతం చేయండి

కోటగిరి,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ కేంద్రంలో ఈ నెల 23వ తేదీన ఎమ్మార్పీఎస్ తలపెట్టిన సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాం కోరారు. కోటగిరి మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దివ్యాంగులు, వృద్దులు, బీడీ కార్మికులు, ఇతర పింఛన్‌దారుల పింఛన్‌ల పెంపు కొరకై సన్నాహక సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

కోటగిరి/ వేల్పూర్/ ఆర్మూర్/ భీమ్‌గల్/ కమ్మర్‌పల్లి/ నందిపేట/ పెద్దకొడప్‌గల్/ మోర్తాడ్/ ఆర్మూర్ టౌన్, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలో బుధవారం దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్‌కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ షాహీద్, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, నాయకులు కొట్టం మనోహర్, బర్ల మధు, కొల్లూర్ రమేష్, ఆనంద్, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి ఉత్సవాలను కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ అద్వర్యంలో బుధవారం ఘనంగ నిర్వహించారు. కమ్మర్‌పల్లి బస్టాండ్ వద్ద గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షులు సుంకెట రవి, పూలమాలలు వేసి ఘనంగ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల బుచ్చిమల్లయ్య, గణేష్ గౌడ్, సింగిరెడ్డి శేఖర్, పూజారి శేఖర్, నిమ్మ రాజేంద్ర ప్రసాద్, అజ్మత్ హుసేన్ , అబ్దుల్‌ఖాదర్, అజాహరోద్దీన్, జగదీశ్, అశోక్, ఊట్నూర్ ప్రదీప్,సుంకరి రాజేశ్వర్, గంగాధర్, శ్రీనివాస్, నాగరాజు, సతీష్ తధితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నందిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వినయ్ కుమార్ రెడ్డి ఆద్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్‌దేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంటట ఇంద్రుడు, ఐలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్, మాజీ చైర్మెన్ మోహన్ రావు, మండల అధ్యక్షులు మంద మహిపాల్, సీనియర్ నాయకులు దేగాం గంగారెడ్డి, పిప్రె సాయరెడ్డి గాదారి గోపి, బైండ్ల ప్రశాంత్, తదితరులు ఉన్నారు.భారతదేశానికి చిన్న వయస్సులోనే రాజీవ్‌గాంధీ ప్రదానిగా పనిచేసిన సేవలు మరువలేనివని పెద్దకొడప్ గల్ మండల కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్ర మంలో నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి నాగి రెడ్డి, నాగ్‌నాథ్‌పటేల్, నారాయణ, కల్లూరి బాల్‌రాజ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మోర్తాడ్‌మండల కేంద్రంలోని ప్రజాభవనంలో బుదవారం దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ప్రజనిలయంలో ఘనంగా జరి పారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రా ములు రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పుప్పాల అశోక్, వై శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్‌లు మహిపాల్, నవీద్, రంజిత్, నాయకులు సంతోష్, దేవేందర్, నవీన్, కిషన్, నాగాభూషన్, ఎంసి గంగాధర్, శ్రీధర్, జైడి గంగారెడ్డి, అర్గుల రమేష్, అర్షద్ పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు



కోటగిరిలో కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



హైదరాబాద్‌లో రాజీవ్ గాంధీ జయంతి



కమ్మర్‌పల్లిలో రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు

ఆధునిక పద్ధతిలో వరి సాగుచేయాలి

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

బోధన్/ నవీపేట,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): రైతులు ఆధునిక పద్దతిలో వరిపంట సాగు చేసి అత్యధిక దిగుబడి సాధించాలని, వరిపంట సాగులో నూతన పద్దతులను అవలంబించాలని శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం బోధన్ మండలంలోని పెంటాఖుర్దు గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు వరిపంట సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆధునిక పద్దతులు అవలంబిచడం ద్వారా రైతులకు పెట్టుబడి భారం తగ్గి కూలి ఖర్చులు, సమయం ఆదా అవుతుందన్నారు. నీటి వినియోగం నియంత్రణలో ఉంటుందని వీటి వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు.



వరిపంటను పరిశీలిస్తున్న ఏవో నవీన్ కుమార్

రైతులు తమ పంట పొలాలను భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు, మందుల వినియోగం తగ్గించుకోవడం వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రావు, నాగేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ ఏఈవో సాయి చరణ్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డీఎస్ గణేష్ సాగర్, ఫణీంద్ర, ప్రశాంత్‌లతో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు. నవీపేట మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్ కుమార్ బుధవారం మండలంలోని రాంపూర్‌లో వరిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు చోట్ల వరిపంటకు సోకిన నల్లి పురుగులు లేదా కంకి నల్లి సోకగా దాని నివారణకు రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రమేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు భోజనాల ఏర్పాటు



భోజనాన్ని అందజేస్తున్న రాము తదితరులు

రుద్రూరు,ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు రుద్రూర్ మండల కేంద్రంలోని బోయివాడలో దాదాపు 40ఇళ్లల్లోకి వరద నీరు రావడంతో నిరాశ్రయులయ్యారు. బాధిత కుటుంబాలకు బాలికల పాఠశాలలో తాత్కాలిక సెల్టర్ ఏర్పాటు చేశారు. వారికి రుద్రూరు మండల మాజీ సొసైటీ అధ్యక్షుడు పత్తిరాము బుధవారం భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ బాధిత కుటుంబాల సమస్యను రాష్ట్ర వ్యవసాయ సలహదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, మాజీ ఉప సర్పంచ్ నర్సయ్య, తోట సంగమయ్య, కోడె శంకర్, అక్కపల్లి నాగేందర్, తోట అరుణ్, పార్వతి ప్రవీణ్, పత్తి నవీన్, నవీన్, పవన్ ఉన్నారు.

మహాధర్నా పోస్టర్ల ఆవిష్కరణ

రెంజల్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ పీఆర్‌టీయూ నిర్వహించే మహాధర్నా కార్యక్రమం సెప్టెంబర్ 1వ తేదిన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో తలపెట్టిన మహాధర్నాను రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉపాధ్యాయులు హాజరైన సభను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పీఆర్‌టీయూ మహాధర్నా పోస్టర్ల ఆవిష్కరణను ఎంఈవో అంజనేయులు ఆవిష్కరించారు. మండలంలో ఉన్న ఉపాధ్యాయులందరు మహాధర్నాకు తరలివచ్చి సభను విజయవంత చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేట్ అధ్యక్షులు తాహెర్, మండల మహిళ ఉపాధ్యక్షురాలు అపర్ణ, కార్యదర్శి రాజశ్రీ, కృష్ణ, శ్రీరాం, శంకర్, అయుబ్, ఆనంద్, బాలకృష్ణ, గంగారాం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేటలో..

నవీపేట,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో జరిగే మహాధర్నాకు సంబంధించిన పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఈ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు భూమయ్య, సుధాకర్ రెడ్డి, లక్ష్మణ్, హన్మారెడ్డి, రాధ పాల్గొన్నారు.

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

మోర్తాడ్, ఆగస్టు 20: (ఆంధ్రజ్యోతి) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు మగ్గిడి ప్రవీన్ కోరారు. బుధవారం స్థానిక బాలికల పాఠశాలలో పీఆర్టీయు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. సెప్టెంబరు 1 జరిగే మహాదర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాగ్గిడి ప్రవీన్, ప్రగత్‌కు మార్, రవి, రాములు, అశోక్, శ్యాం, రమణ చారి, దీపిక, పద్మ, భూలక్ష్మీ, సురేష్ ప్గాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మోర్తాడ్, ఆగస్టు 20: (ఆంధ్రజ్యోతి) మండలంలోని దోన్కల్ గ్రామంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణిని చేశారు. చెక్కులను మంజూరు చేయించిన బాల్కొండ నియోజికవర్గ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌కు లబ్దిదారులు ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం అనీల్, బాస మల్లికార్జున్, అరుణ్, రవి, మహేందర్, కల్లెంరవి, గడ్డంసతీష్ పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న దృశ్యం.

ఎడపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని జైతాపూర్ గ్రామంలో గల మహాలక్ష్మి మందిరం ప్రహరీ గోడ నిర్మాణానికి బుదవారం బిజేపి పార్టీ మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి పనులకు గాను నిజామాబాద్ ఎంపీ తన నిధుల నుండి 16 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని, అందులో నుండి 3 లక్షల రూపాయలతో గ్రామంలోని మహాలక్ష్మి మందిరం ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోపూరు సాయరెడ్డి, బిజేపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గెంటె శ్రీనివాస్, కార్యదర్శి రాకేష్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కేదారినాథ్, రాజశేఖర్, గంగరాజు, రాజ్ కుమార్, చంద్రం, భూమగౌడ్, శ్రీనివాస్ గౌడ్, మధుగౌడ్, నరేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బెంచీలు, కుర్చీల వితరణ

ఎడపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డాపల్లి గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాల పాఠశాల విద్యార్థులకు బుధవారం ఐడీబీఐ బ్యాంక్ నిజామాబాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి వారి ఆద్వర్యంలో విద్యార్థులకు 20 బెంచీలు, 3 టేబుళ్లను అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆద్వర్యంలో 4 కుర్చీలను, విద్యార్థులకు పండ్ల రసాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజనల్ మేనే జర్ వెంకటేష్, బ్రాంచ్ మేనేజర్ అరవింద్, మండల విద్యా శాఖ అధికారి గాల్ప్, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు అర్చన, ఉపాధ్యాయులు సౌజన్య, ప్రవీణ్, ఎడపల్లి లయన్స్ క్లబ్ ప్రతినిధులు, విద్యార్థులు ఉన్నారు.

వరకట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య



కరీంనగర్ క్రైం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): భర్తతోపాటు అత్తింటివారి వరకట్నం వేధింపులు భరించలేక కరీంన గర్‌లో నివాసం ఉంటున్న కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మం డలం సోమార్‌పేటకు చెందిన భావన అలియాస్ మానస(26) మంగళవారం అర్ధరాత్రి ఉరేసుకొని ఆత్మ హత్య చేసకుంది. మృతురాలి తండ్రి, పోలీసుల వివరాల ప్రకారం.. సోమార్‌పేటకు చెందిన భావనకు గాంధారి మండలం పేట్‌సంగెం గ్రామానికి చెందిన అబ్రం జ్ఞానే శ్వర్‌తో 2023 నవంబరులో వివాహమైంది. వీరికి 6 నెలల కూతురు ఉంది. వివాహ సమయంలో 16 తులాల బంగారం, రూ.లక్ష నగదు, ఇతర లాంఛనాలు ఇచ్చారు. అబ్రం జ్ఞానేశ్వర్ కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో కెప్టెన్‌గా పనిచేస్తూ భార్య, కూతురుతో కలిసి స్థానిక భగత్‌నగర్‌లో అద్దె ఇంటిలో ఉంటున్నాడు. ఏడాది నుంచి భర్త, అత్త, మామ, ఆడపడుచులు అదనపు కట్నం తేవాలంటూ భావనను మానసికంగా వేధిస్తున్నారు. తండ్రి ఆస్తిలో 3వ వంతు తేవాలని వేధించేవారు. ఈ విషయాన్ని తరచూ భావన తన తండ్రి, తల్లి చెప్పుకుంటూ బాధపడుతుండేది. ఈ బాధలు తాళలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని తండ్రి కిష్టయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కరీంనగర్ ఏసీపీ వెంకటస్వామి, సీఐ రాంచందర్‌రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. భర్త, అత్త,మామ, ఆడపడుచులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రశాతంగా ఉత్సవాలను జరుపుకోవాలి

కామారెడ్డి రూరల్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి):వినాయక చవితి ఉత్సవాలకు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ రంజిత్ తెలిపారు. బుధవారం అడ్లూర్‌లో శాంతికమిటి సమావేశం నిర్వహించి విగ్రహాల ఏర్పాటులో తీసుకోవాలని జాగ్రత్తలను సూచించారు. డీజేలనుఎక్కడ వినియోగించకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, సంతోష్,నారాగౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

నీరు గారుతున్న అవెన్యూ ప్లాంటేషన్

ముప్కాల్ , ఆగస్టు 120 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయంలో అవెన్యూ ప్లాన్‌టేషన్ కొరకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అధికారులు రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు పెరిగి పెద్దగైన తర్వాత ప్రస్తుతం గొడ్డలి పెట్టుకు గురవుతున్నాయి. ఆకుపచ్చ తెలంగానే లక్ష్యంగా పచ్చదనాన్ని పెంచేందుకు వందల కోట్లు ఖర్చు చేసి మొక్కలను నాటిస్తుంది. కేవలం మొక్కలను నాటి చేతులు దులువుకోవడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా అధికారులకు అప్పజెప్పింది. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు పెరిగి అందాన్ని ఇచ్చిన చెట్లను కొందరు వ్యక్తులు చెట్లను నరుకుతున్నారు. తాజాగా ముప్కాల్ మండలంలోని నల్లూర్ నుండి వెంచిర్యాల్ వరకు గల పెద్దవాగు రోడ్డులో నాటిన హరితహారం మొక్కలు గొడ్డలి పెట్టుకు బలయ్యాయి. ఒక పక్క హరితహారం మొక్కల సంరక్షణ కోసం ఆర్భాటంగా ప్రచారం నిర్వహిస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ కళాశాలకు గ్రీన్ సైన్‌బోర్డు వితరణ



గ్రీన్ సైన్‌బోర్డును అందజేస్తున్న రెంజర్ల గంగారాం.

కమ్మర్‌పల్లి, ఆగస్టు 20: (ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభు త్వ జూనియర్ కళాల విద్యా ర్థుల సౌకర్యార్థం మోర్తాడ్ మం డలం దొన్కల్ గ్రామా నికి చెం దిన బద్దం సరిత రెడ్డి తండ్రి రైతు నాయకుడు బద్దం నర్సారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కుచుకుల ఫౌడేషన్ ఆధ్వర్యంలో గ్రీన్ సైన్‌బోర్డును వితరణ చేశారు. బీజేపి సీనియర్ నాయకులు రెంజర్ల గంగారాం, చింత ప్రవీన్ కుమార్ కళశాల అధ్యాపకులకు అందజేశారు.

పాఠశాలకు బెంచీల అందజేత

నవీపేట,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): మండలంలోని అబ్బాపూర్(బి)తాండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బుధవారం నిజామాబాద్‌కు చెందిన రంజిత్ కుమార్ 8వేల విలువ చేసే రెండు కుర్చీలు, నాలుగు బెంచీలను వితరణ చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆదినాగలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళ సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి

●మండల ప్రత్యేక అధికారి తిరుమలరావు

కమ్మర్‌పల్లి, ఆగస్టు 20: (ఆంధ్రజ్యోతి) ప్రభుత్వం మహిళ సంఘాల సభ్యులకు అద నంగా ఆదాయాన్ని అందజేసే నిమిత్తం పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారిలో బాగంగా నాబార్డ్ వారి అద్వర్యంలో కట్టింగ్, స్టిచ్చింగ్‌లో తగు శిక్షణను ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన 15 రోజుల శిక్షణ కేంద్రాన్ని సద్వి నియోగం చేసుకుంటు తర్ఫీదు పొందాలని కమ్మర్‌పల్లి మండల ప్రత్యేక అధికారి పీడి తిరుమలరావు అన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని ఐకేపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజా శ్రీనివాస్, ఐకేపి ఏపీఎం కిరణ్ కుమార్, సిసిలు బలేరావు రవి, సుంకరి నవీన్, భాగ్యలక్ష్మీ, పీర్య, లేఖ్య, మండలంలోని వివిద గ్రామాలకు చెందిన మహిళ శిక్షకులు పాలొన్నారు.

ప్రవీణ్‌కు ఓయూ డాక్టరేట్

నవీపేట,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): మండలంలోని మహంతంకు చెందిన డాక్టర్ ప్రవీణ్ నీరడి మంగళవారం హైదరాబాద్‌లో పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. ఆర్మూర్ గిరిజన గురుకుల పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌గా ఆయన పని చేస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో ఆంగ్ల విభాగంలో ఆయన పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఎక్స్‌ప్లోరింగ్ ది టెక్నిక్స్ ఆఫ్ డెవలపింగ్ రైటింగ్ స్కిల్స్ ఆఫ్ ట్రైబల్ స్టూడెంట్స్ అనే అంశంలో పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా పొందారు.

రైతు పొలంబాట



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈ

రెంజల్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): రైతులకు నిరంతరం విద్యుత్ పంపిణీలో జాప్యం రాకుండా తగిన చర్యలు చేపడతామని ట్రాన్స్‌కో ఏఈ మక్దూమ్ అలీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆద్వర్యంలో రైతులకు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు ఎటువంటి కరెంట్ సమస్యలు వచ్చిన తాము పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటామన్నారు. విద్యుత్ పంపిణీలో ఎటువంటి జాప్యం లేకుండా నిరంతర విద్యుత్‌ను అందిస్తామమన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ఎండీ హజర్, సీనియర్ లైన్‌ఇన్‌స్పెక్టర్ లింగం యాదవ్, అసిస్టెంట్ లైన్‌మెన్ మక్దూమ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

టీఎల్‌ఎమ్ - ఎఫ్‌ఎల్‌ఎం మేళా



మాట్లాడుతున్న ఎంఈవో ఆనంద్‌రావు

ఏర్గట్ల/రెంజల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోబుధవారం టీఎల్ఎమ్ -ఎఫ్ ఎల్ఎమ్‌మేళ నిర్వహించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి ఆనంద్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన అభ్యాసన సామాగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థ వంతంగా బోధన అందుతుందని అన్నారు. అనంతరం ఉపాధ్యాయుల ప్రదర్శనలకు పరి శీలించారు.ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎం కృష్ణచారి, ఉపాధ్యాయులు ప్రవీణ్ శర్మ, రాజశేఖర్, ప్రసాద్, పలు పాఠశాలల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని సాటాపూర్ ప్రైమరీ పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఎఫ్ఎల్ఎం(బోధన అభ్యాసన ఉపకరణ)మేళ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి అంజనేయులు ప్రారంభించారు. మండలం నుండి పీఎస్, యుపీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈవీఎస్ సబ్జెక్టులపై బోధన ఉపకరణలు తయారు చేసి తీసుకువచ్చిన వాటిని ఎంఈవో అంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బోధన అభ్యాసన ఉపకరణ మేళ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్షులు సోమలింగం గౌడ్, ప్రధానోపాధ్యాయులు రేఖ, అనురాధ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోకు బాధ్యతలు

డొంకేశ్వర్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి):డొంకేశ్వర్ మండలఎంపీడీవోగా లింగం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న లక్ష్మీప్రసాద్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకుఅందించేసంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు.నూతన ఎంపీడీవోను మండల కార్యదర్శులు సన్మానించారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని ఆందోళన

నందిపేట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని బుధవారం నందిపేట మండలంలోని ఖుద్వాన్‌పూర్, జోర్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట ఆందోళన చేపట్టారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే పథకం అమలుపై ప్రకటన చేయాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గంగాధర్ ఖుద్వాన్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కండెల నవీన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూశన్న, సాయన్న, యమున, రాజుబాయి, పెద్ద పోసాని, స్వరూప, ఏ గంగన్న, రాజన్న ఉన్నారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

మెండోర, ఆగస్టు 120 (ఆంధ్రజ్యోతి): గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎస్సై సుహాసిని, ఎంపీడీవో లక్ష్మణ్‌లతో కలిసి సీఐ శ్రీధర్‌రెడ్డి గణేస్ ఉత్సవ నిర్వహకులతో, యువజన సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలన్నారు. డీజేలకు ఎ లాంటి అనుమతి లేదని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 120 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబర్ 1న చేపట్టే మహాధర్నాను విజయవంతం చేయాలని పీఆర్‌టీయు నాయకులు కోరారు.బుధవారం పట్టణంలోని రాం మందిర్ పాఠశాలలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ..సీపీఎస్ అంతం పీఆర్‌టీయు పంతంగా తీసుకుని పోరాటం చేస్తుందని ఈ ధర్నాలోప్రతీ ఉద్యోగ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు అర్బన్ అధ్యక్షుడు గద్దె గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింహరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్‌పటేల్, మోహన్, లక్ష్మీనారాయణ, గంగనర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

నిజాంసాగర్‌కు 'జన'కళ

» ప్రాజెక్టు పై పర్యాటకుల సందడి » కొనసాగుతున్న 16 వరద గేట్లు..



నిజాంసాగర్ వరద గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న నీరు

నిజాంసాగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీరు తగ్గుముఖం పట్టలేదు. దీంతో ప్రాజెక్టు వరద గేట్ల నీటి విడుదలను కొనసాగిస్తూనే ఉన్నారు. బుధవారం నాటికి నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి ఎగువ ప్రాంతాల నుంచి 73,300 క్యూసెక్కుల వరకు వరద వస్తోంది. దిగువకు 73,750 క్యూసెక్కుల వరద నీటిని 48 గేట్లలోని 16 గేట్ల ద్వారా విడుదల చేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1,405 అడుగులు కాగా ప్రస్తుతం 1,403 అడుగులకు చేరింది. నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లను ఎత్తడంతో కర్ణాటక మహారాష్ట్ర నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, హైదరా బాద్ నుంచి సందర్శకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. నీటిపారుదల ,పోలీస్ అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. సుల్తాన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు . సందర్శకుల వాహనాలు నిజాంసాగర్ ప్రాజెక్టుకు తీసుకు వెళ్లకుండా సుల్తాన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని పార్కింగ్ చేయిస్తున్నారు. సందర్శకులు రెండు కిలోమీటర్ల దూరాన గల ప్రాజెక్టుకు కాలినడకన వెళుతున్నారు. సుల్తాన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల రహదారులు సందర్శకులతో కిటకిటలాడుతూఉన్నాయి. సంగారెడ్డి, హైదరాబాద్, కర్ణాటక ప్రాంతాల నుంచి వచ్చే సందర్శకులను 16 గేట్ల సమీపంలోని విఘ్నేశ్వరుని ఆలయం వద్ద పార్కింగ్ చేయిస్తూ కాలినడకన ప్రాజెక్టును తిలకించడానికి పంపిస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు అం తర్భాగంలో ఉన్న ఛత్రినాక బంగ్లాకు వెళ్ల కుండా రెయిలింగ్ జాలిని ఏర్పాటు చేశారు. నీటిలో తొలిసలాడుతున్న ఛత్రినొక బంగ్లాను చూస్తూ సందర్శకులు కేరింతలు దుతున్నారు.



దారి పొడుగునా సాగర్‌కు వస్తున్న సందర్శకులు



పర్యాటకులను అదుపు చేస్తున్న పోలీసులు



గుల్షస్తి గార్డెన్‌లో కిటకిటలాడుతున్న సందర్శకులు

పాత పట్టణాన్ని పట్టించుకునేదెవరూ..?



24 వవార్డులోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెత్తచెదారం



23వవార్డులో విద్యార్థులు పాఠశాలకు వెళ్లే మార్గంలో మురుగునీటి నిల్వ

● పారిశుధ్యలోపంతో తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజలు
● దోమలు,ఈగలతో సావాసం... ● సీజనల్ వ్యాధుల భారీనపడుతున్న వైనం
● చెత్తఆటోలు రాక ●ఎక్కడ పడితే అక్కడే చెత్తను పడేస్తున్న ప్రజలు
● పలువార్డులలో కంటికి కనిపించిన వార్డు ఆఫీసర్‌లు
● వార్డు ఆఫీసర్,ఎస్ఐ పనితీరుపై కమీషనర్ పర్యవేక్షణ కరువు
● కలెక్టర్ చెప్పిన కదలని సిబ్బంది

కామారెడ్డిటౌన్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి పాతపట్టణాన్ని పట్టించుకునేవారే కరువయ్యారు.పలు వార్డులలో పారిశుద్ధ్యలోపంతో ప్రజ లు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మురికికాలువల శుభ్రత లేక, చెత్తచెదారంతో దోమలు,ఈగలతో సావాసం చేస్తు సీజనల్ వ్యాధుల భారీనపడుతున్నారు.రోజుల తరబడి చెత్త ఆటోలు రాక ఎక్కడ పడితే అక్కడ చెత్తవే యడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా మారుతుంది. ఇటీవల కు రుస్తున్న వర్షాలకు నీటి నిల్వలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్న వార్డు ఆఫీసర్‌లు కనీసం అటు వైపు కన్నెత్తి చూసిన దాఖాలా లు ఉండడం లేదు. కొందరు వార్డు ఆఫీసర్‌లు అయితే ఎక్కడ ఉంటు న్నారో తెలియడం లేదని మాజీ ప్రజాప్రతినిధులు,ఆయావార్డు ప్రజలు పేర్కోంటున్నారు.పాతపట్టణంలో పారిశుధ్య నిర్వహణలోపంపై వార్డు ఆఫీసర్, శానిటరీ ఇన్స్పె క్టర్ ఏ విధంగా పనిచేస్తున్నారనే కనీస పర్యవేక్షణను కమీషనర్ చేయడం లేదనే విమర్శలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికే కలెక్టర్‌పలు మార్లు పట్టణంలోని శానిటేషన్‌పనులు పర్యవేక్షణ చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాచూడాలని చెప్పిన అధికారుల్లో మాత్రం కదలికలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

● శివారు ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానం

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయానికి ఆమడదూరంలో ఉంటుంది. ఇక్క డకి ఏ అధికారి వచ్చి చూస్తాడులే అని ఆయా వార్డు ఆఫీసర్‌లు అనుకుం టున్నారో లేదంటే ఇక్కడ ప్రజలు పేద, మధ్యతరగతి వారు ఉన్నారు ..వీరికి మేము ఎందుకు సేవలు అందిస్తామని అనుకుంటున్నారో కాని అస లు పారిశుధ్యంపై అటువైపు కన్నెతి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తు న్నారు. శివారు ప్రాంతాలైన 20,21,22,23,24 వార్డులలో ఏమూలకు వెళ్లిన ఏపుగా పెరిగిన చెట్లు, ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు కనిపిస్తున్నాయి. మురుగునీరంతా రోడ్డుపై పారుతుంది.గత కొన్నిరోజలుగా చెత్తనుతీసుకు వెళ్లెందుకు అసలు చెత్త ఆటోనే రావడం లేదని పేర్కోంటున్నారు.కొందరు రోజులతరబడి చెత్తను ఇంట్లో ఉంచు కోలేక రోడ్లవెంట పారబోస్తు న్నారని దీంతో ఇతరులకు దుర్వా సనతో పాటు ఈగలు,దోమలతో ఇబ్బందులు తలెత్తు తు న్నాయని వాపోతున్నారు.

●కంటికి కనిపించని వార్డు ఆఫీసర్‌లు

రాష్ట్ర ప్రభుత్వం గత కొన్నినెలలకిందట ప్రతి వార్డుకు వార్డు ఆఫీసర్‌లను కేటాయిం చింది. ఈ వార్డు ఆఫీసర్‌లు ఉదయం 5గంట లకు వార్డు పరిధిలోకి వచ్చి పనిచేయాల్సి ఉంటు ంది. పారిశుధ్య సిబ్బంది హజరు,వారు ఎక్క డ పనిచేస్తున్నారో తెలుసుకుని వార్డులో ఉన్న ప్రతి మూలను పరిశీలించి జవాన్ సహకారంతో పారిశుధ్య పనులు చేయించాల్సి ఉంటుంది. కానిచాలామంది వార్డు ఆఫీసర్‌లు వార్డులో కంటికి కనిపించడం లేదనే విమర్శ లు వస్తున్నాయి.కొందరు వచ్చిన కేవలం ఇంటి నిర్మాణాలను, ఆస్తి, నీటి పన్ను వ సూళ్లు అంటూ తిరుగుతూ కొద్దిసేపటి తర్వాత వారివ్యాపాకాలలో పడిపోతున్నారని ప్రజలు పేర్కోంటు న్నారు.పాత పట్టణంలోని దాదాపు 5 నుంచి 6 వార్డు లలో ఇదే రకంగా వార్డు ఆఫీసర్‌లు పనిచేస్తున్నారు.వీరి పనితీరును పర్యవేక్షించాల్సిన శానిటరీ ఇన్స్పెక్టర్, కమీషనర్ అటువైపు కన్నెతి చూడడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతు న్నాయి. ఇటీవల కలెక్టర్ సైతం పలుమా ర్లు పారిశుధ్య పనులు పరిశీలించిన అధి కారుల్లో కదలిక లేకుండా పోయింది. పాతపట్టణంలోనే పేద, మధ్యతరగతికి చెందిన ప్రజల తో పాటు ఎక్కువ జనాభా నివాసం ఉంటుందని కలెక్టర్ ఓ సారి పాతపట్టణంలోని ఆయా వార్డులను పరిశీలిస్తే మున్సిపల్ అధికారుల పనితీరు తెటతెల్లం అవుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి.



రోడ్డుపైన మురుగు నీరు

గూండ్ల చెరువు పరిశీలన

అర్మూర్‌టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): గణపతి నిమజ్జన సందర్భంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని సబ్ కలెక్టర్ అబిజ్ఞాన్ మాల్వియా అధికారులకు సూచించా రు. బుధవారం పట్టణంలోని గూండ్ల చెరువును ఆయన పరిశీలించారు. ప్రతీ సంవత్సరం గణపతుల నిమజ్జనానికి అధికారులు ఏర్పాటు చేసే పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. గోల్ బంగ్లా నుంచి పెద్ద బజార్, దోబిఘాట్ మీదుగా గణపతులు నిమజ్జనానికి వచ్చేటప్పుడు రోడ్లలో ఎలాం టి అంతరాయం కలుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలి పారు. ఆయన వెంట ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ రాజు, ఆర్‌ఐ దశరత్, పాల్గొన్నారు.



గూండ్ల చెరువును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అబిజ్ఞాన్ మాల్వియా

రైతులకు నష్టపరిహారం అందించాలి



తాండూర్‌లో పంటను చూపెడుతున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే

నాగిరెడ్డిపేట, ఆగస్టు 20 (ఆంధ్ర జ్యోతి):మంజీరా నీటితో మండలంలో వరి పంటలు నీట మునిగి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.40 వేల నష్టపరిహారం అందించాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కోరారు. ఆయన బుధవారం మండలంలోని తాండూర్, బంజారా, వెంకంపల్లి గ్రామాలలో నీట మునిగిన వరి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన నాగిరెడ్డిపేటలో విలేక రులతో మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా మంజీరా నీటి వల్ల మండలంలోని వివిధ గ్రామాలలో పంటలు నీట మునిగి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్న ప్రభుత్వం, పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇంతవరకు ముంపుకు గురైన పంట పొలాలలో నుంచి నీరు తగ్గడం లేదని ఆయన ఆరోపించారు. మండలంలోని వివిధ గ్రామాలలో సుమారు ఐదు వేల ఎకరాల వరకు పంటలు నీట మునిగినట్టు ఆయన తెలిపారు. రైతులకు కావాల్సిన యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, సన్నవడ్లకు రూ400 బోనస్ చెల్లిస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు బోనస్ చెల్లించకుండా రైతులకు మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకొని నీట మునిగిన పంటల నుంచి త్వరగా నీరు తగ్గేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, సిద్దయ్య, దుర్గా రెడ్డి, మోతే శ్రీనివాస్, మురళి, సంతోష్ గౌడ్, వంశీకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● మండల వైద్యాధికారి యేమిమా



భిక్కనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

భిక్కనూరు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండల ప్రజలు ప్రతిఒక్కరు తమ ఇంటి పరిరాలను పరివుభ్రంగాఉ ంచుకోవాలని మండల వైద్యాధికారిణీ యేమిమా అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ప్రాథమికి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నుండి ప్రధాన వీధుల గుండా వైద్య సిబ్బంది, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారిణీ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో మలేరియా వ్యాధి వ్యాప్తి చెందిన ప్రపంచాన్ని అతలాకుతలం చేసిందని, ఈ వ్యాధి ఎలా వ్యాపిస్తుందో తెలుసుకోవడానికి శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయగా అనాఫిల్ అనే ఆడ దోమ కుట్టడంతో ఈ వ్యాధి సంక్రమిస్తుందని 1897 ఆగస్టు 20న రోనార్డ్ రాస్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడని తెలిపారు. ఈ దోమలు వ్యాపించడకుండా ప్రతిఒక్కరు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పరిసరాలను శుభ్రంగా ఎల్లప్పుడు ఉంచుకోవాలన్నారు. ఈ మేరకు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆరోగ్య కార్యకర్తలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

● 108 అంబులెన్స్ తనిఖీ

భిక్కనూరుప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని 108 వాహనాన్ని మండల వైద్యాదికారిణీ యేమిమా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లోని పరికరాలు, సిబ్బంది రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 108 సిబ్బంది అంబులెన్స్‌ను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా ప్రజలకు మెరుగైనా సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, 108 సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యతుకు బాటలు వేసిన నాయకుడు రాజీవ్‌గాంధీ

భిక్కనూరు/దోమకొండ ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంతో పాటుగా మండలంలోని ఆయాగ్రామాల్లో మాజీప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని బుధవారం కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భిక్కనూరు మండలకేంద్రం లోని బస్టాండ్ సమీపంలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి, ఆయా గ్రామాల్లో ఆయన చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, గ్రంథాల సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, విండో చైర్మన్ భూమయ్య, గ్రామపంచాతీ ఈవో మహేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు దయాకర్‌రెడ్డి, సుదర్శన్, నర్సింహారెడ్డి, తుడుం జీవన్, బాగారెడ్డి, సాజిద్, బాబు, దుంపల మోహన్ రెడ్డి, ఎల్లం, రాంచంద్రం, స్వామి, సిద్దరాములు పాల్గొన్నారు.

● దూర దృష్టితో భవిష్యత్తుకు బాటలు వేసిన నాయకుడు రాజీవ్‌గాంధీ

దోమకొండ: తమ దూర దృష్టితో భవిష త్యత్తుకు బాటలు వేసిన న్యాకుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. బుధవారం దోమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ 81వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్గఆంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మాజీ జడ్పీటీసీ తిరుమల గౌడ్, పట్టణ అధ్యక్షుడు సీతారామరాజు, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, రామస్వామి, శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



భిక్కనూరులో రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

డిచ్‌పల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి):డిచ్‌పల్లి మండలం యానంపల్లిలో బుధవారం ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ క్రిస్టినా, ఎంఎల్‌హెచ్‌పీ మాలెహ సుల్తానాలు హాజరై వైద్య పరీక్షలు జరిపారు. జ్వరాలు వచ్చిన వారికి రక్త పరీక్షలు చేశారు. సీజనల్ వ్యధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈగలు, దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు వివరించారు. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధులను అరికట్టడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, మలేరియా సబ్ యూనిట్ అధికారి రాజేందర్, ఆరోగ్య కార్యకర్తలు వెంకట్‌రెడ్డి, గంగుబాయి, ఆశాకార్యకర్తలు సంధ్య, మంజుల, నిరోష, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

డిచ్‌పల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండల కేంద్రంలోని రైతులకు ఆయిల్ పామ్ సాగుపై మరియు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఉద్యాన అధికారి రోహిత్ బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును పలు రకాల సబ్సిడీలతో సాగును ప్రోత్సహిస్తుందని ఈ పంటలను ఒకసారి నాటితే 4 సంవత్సరాల తర్వాత నిరంతర ఆదాయాన్ని 30 సంవత్సరాల పాటు ఇస్తుందని అన్నారు. మొక్కలకు 90 శాతం రాయితీ కింద రైతు కేవలం ఒక ఎకరానికి 1000 చొప్పున జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి నిజామాబాద్ పేరిట డీడీ చెల్లిస్తే 50 మొక్కలు ప్రీయూనిక్ కంపెనీ అందిస్తుందని తెలిపారు. మధ్యలో అంతర పంటల సాగు చేసేందుకు ఎకరానికి 4200 చొప్పున రైతు ఖాతాలో సంవత్సరానికి ఒకసారి జమ చేయడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు చిన్న, సన్నకారు, ఐదు ఎకరాలలోపు ఉన్న వారికి 90 శాతం రాయితీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీ, 5 ఎకరాల మీద సాగు చేసేవారు 80 శాతం రాయితీ కింద డ్రిప్ సౌకర్యం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మిప్రసన్న, పంచాయతీ సెక్రెటరీ వినయ్, ఖిల్లా రా మాలయ చైర్మన్ శాంతయ్య, వీడీసీ అధ్యక్షుడు కిషన్, సొసైటీ డైరెక్టర్ నర్సయ్య, రైతులు నర్సారెడ్డి, రాజిరెడ్డి, ప్రీయూనిక్ కంపెనీ క్లస్టర్ ప్రతినిధి భూమేష్, పాల్గొన్నారు.

లోలెవల్ బ్రిడ్జిలను పరిశీలించిన అధికారులు

నిజాంసాగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నాగమడుగు మర్పల్లి లో లెవెల్ వంతెనలు ఎంపీడీవో పంచా యతీ కార్యదర్శి బుధవారం పరిశీలించారు. లో లెవెల్ వంతెన వద్ద ప్రజలు ఎవరు వెళ్లకూడదని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసిన లబ్ధిదారులకు డబ్బులు ఇప్పించాలని పంచాయతీ కార్యదర్శిలు ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురికి కాలువల తో చెత్తాచెదారాన్ని తొలగించాలని ఆయన సూచించారు. ఎంపీడీవో గంగాధర్ పంచాయతీ కార్యదర్శి తుకారం తదితరులు ఉన్నారు.

రేపు పొలాల అమావాస్య

» బసవన్నల జోడు » వ్యవ'సాయం'లో తోడు » నేడు ఉప్పుల పండుగ



ఎద్దుల అలంకరణ (ఫైల్)

దిలావర్‌పూర్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): పవిత్ర శ్రావణ మాసంలో వచ్చే బహుళ అమావాస్య రోజున జరుపుకునే పొ లాల పండుగ రైతులకు ఎంతో పవిత్రమైనది. వ్యవసాయంలో రైతులకు వెన్నంటి ఉండే కోడె ద్దులను పూజించుకునే పండు గ. ఈ పండుగను రైతులు ఘనంగా జరుపుకొంటారు. ఈ రోజున వ్యవసాయంలో నిరంతరం సహాయపడే ఎద్దులను రైతులు శివుడి వాహనమైన నందీశ్వరుడిగా భావించి పూజిస్తారు.

ఉప్పుల పండుగ...

పొలాల అమావాస్యకు ముందు రోజు రైతులు ఉప్పుల పండుగ జరుపుకొంటారు. ఈ రోజు ఎద్దులను శుభ్రంగా కడుగుతారు. వ్యవసాయ పనుల నుంచి విశ్రాంతి ఇస్తారు. ఎద్దుల నాలుకపై ఉప్పు, నూనె రాస్తారు. ఇలా చేయడం వల్ల వాటి జీర్ణ వ్యవస్థ శుభ్రమవుతుందని రైతుల నమ్మకం.

రంగు రంగులతో అలంకరణ...

పండుగ రోజున ఎద్దులను శుభ్రంగా కడిగి, వాటి కొమ్ములకు రంగులు పూస్తారు. గంటలు, గజ్జెలు, రంగు రంగుల దుస్తువులతో అలంకరిస్తారు. అలంకరించిన ఎద్దులతో రైతులంతా ఊరేగింపుగా వెళ్లి గ్రామంలోని హనుమాన్ మందిరాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు.

చెరువు మట్టితో ఎద్దుల ప్రతిమల తయారీ...

పొలాలఅమావాస్య రోజున రైతులు ఉదయాన్నే చెరువులకు వెళ్లి మట్టిని తీసుకువస్తారు. మట్టితో ఎద్దుల ప్రతిమలను తయారు చేసి పీటలు వేసి ప్రతిమలను ఉంచి ప్రత్యేక పూజలు చేస్తారు. పిండి వంటలను నైవేద్యంగా పెడతారు. అనంతరం ఎద్దులకు పిండి వంటలను తినిపిస్తారు. ఈ పండుగ ద్వారా రైతులుతమకష్టాల్లోపాలుపంచుకుంటున్నఎద్దులకు కృతజ్ఞతలు తెలియజేస్తారు.



మల్లేశ్వర మందిరంలో సంత్ సేన్ మహరాజ్ ఉత్సవాలు

భక్తి శ్రద్ధలతో సంత్ సేన్ మహరాజ్ జయంతి

మద్నూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : నాయీ బ్రాహ్మణుల ఆరాధ్య దైవం సంత్ సేన్ మహరాజ్ జయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మద్నూర్ మండల కేంద్రంలోని మల్లేశ్వర మందిరంలో బుధవారం నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవం సంత్ సేనా మహరాజ్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సంత్ సేనా మహరాజ్ పండరీపూరం విఠలేశ్వర భక్తులని, భక్తి మార్గంలో ఉంటూ జీవితం కొనసాగించారని గుర్తు చేశారు. ఆయన జీవిత చరిత్రను మరాఠీ కీర్తన రూపంలో ప్రజలకు వివరించారు.

రేపు ఎస్పీ కార్యాలయంలో వేలం పాట

కామారెడ్డి టౌన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): వాడకంలో లేని ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫర్నిచర్, ఇతర వస్తువులపై శుక్రవారం జిల్లా పోలీసుకార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎస్పీరాజే ష్‌చంద్ర తెలిపారు. ఆసక్తి గల వారు 87126 86115, 87125 25970 నెంబర్లకు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేసుకోని వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాల తరలింపు ముమ్మరంగా జరుగుతుందని విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం వీసీ ద్వారా విద్యు త్ అధికారులతో మాట్లాడారు. వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలను పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న లైన్‌ల ఎత్తుపెంచాలని తెలిపారు. ఎత్తుగల విగ్రహాలను తరలింపు సమయంలో లైన్లకు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహాల ఎత్తును బట్టి రూట్‌ను నిర్ణయించుకోవాలని ఒక వేళ ఎక్కడైన సమస్యలు ఉంటే సిబ్బందికి తెలియజేయాలని ప్రజలకు సూచించారు. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్ కోసం సామాన్యులు విద్యుత్ స్తంభాలు ఎక్కవద్దని తెలిపారు. సంస్థ ద్వారానే విద్యుత్ కనెక్షన్ పొందాలని సూచించారు. స్తంభాల పైన ఉన్న టీవీ కేబుల్ వైర్లు, ఇంటర్నెట్ కేబుల్ వైర్లు తొలగించమని కేబుల్ ఆపరేటర్లతో సమావేశాలు నిర్వహించాలని ఎస్‌ఈకి సూచించారు. ప్రమాదం చోటుచేసుకున్నవిద్యుత్ వైరు తెగిన 1912 నంబర్‌కు లేదా ఫ్యూజ్ ఆఫ్‌కాల్‌కు కాల్‌చేసి సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు.

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

● ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలి

మహమ్మద్‌నగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చిన్న సన్నకారు, ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి నవ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాటరీ స్ప్రేయర్ 160, పవర్ స్ప్రేర్ 24, రోటవేటర్ 10, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 3, కల్టివేటర్, డిస్క్ హారో, ఎంబి నాగలి, కేజీవీల్, రోటో ఫ్లుడర్ 13, బండ్ ఫార్మర్ 1, బ్రష్ కట్టర్ 3, పవర్ టిల్లర్ 1, స్ట్రా బెలర్ 2, ఇతర పరికరాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. సన్న, చిన్న కారు రైతులు ఎస్టీ, ఎస్సీ రైతులు ఐదు ఎకరాల లోపు వారికి 50శాతం, ఇతర రైతులకు 40వాతం సబ్సిడీపై అందజేయడం జరుగుతుందన్నారు. కావాల్సిన వారు ఏఈవో వద్ద పట్టా పాస్ పుస్తకం , ఆధార్‌కార్డు జిరాక్స్‌లు, ఫోటో, ఆర్సీని ధరఖాస్తు ఫారం పూరించి అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పది అడుగుల కంటే ఎత్తైన విగ్రహాలను తరలించే ముందు సమాచారం ఇవ్వాలి

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని వినాయక విగ్రహాలను తరలించే క్రమంలో 10 అడుగుల కంటే ఎత్తైన విగ్రహాలను తరలించే ముందు విద్యుత్ శాఖ వారికి సమాచారం ఇవ్వాలని బుధవారం విద్యుత్ శాఖ డీఈ విజయ సారధి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అన్నిగ్రామాల ప్రజలకు వినాయక ఉత్సవాలు పూర్తయ్యే వరకు విద్యుత్ శాఖ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 10 అడుగుల కంటే ఎత్తైనా విగ్రహాలను అమ్మకందారులు అమ్మకపు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు గానీ, అక్కడి నుండి భక్తులు విగ్రహాలను మండపాలకు తరలించే ముందు గానీ విద్యుత్ శాఖ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సొంతంగా విద్యుత్ లైన్లను పైకి ఎత్తడం, తాకడం, మార్గం క్లియర్ చేసేందుకు ప్రయత్నించడం వంటి పనులు చేయరాదని, ఏమైనా సమస్యలు ఎదురైతే తక్షణమే విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమ సహకారాన్ని వినియోగించుకోవాలన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సురేందర్

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని కొక్కొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ముత్యం కుటుంబాన్ని బుధవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ బుధవారం పరామర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్త ముత్యం తల్లి రామవ్వ మరణించిన విషయం తెలుసుకుని బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారి గ్రామానికి వెళ్లి పరామర్శించి ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సతీష్, నర్సింలు, శ్రావణ్, రాజు, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు టీషర్టులు అందజేస్తున్న దృశ్యం

క్రీడాకారులకు టీషర్లు పంపిణీ

గాంధారి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలకేంద్రంలోని ఈఎంఆర్ఎస్ పాఠశాల నుండి కొత్తగూడకు కబడ్డీ, వాలీబాల్ క్రీడలు ఆడటానికి వెళ్తున్న రెండు టీంలకు టీషర్టులను మాజీ సర్పంచ్ సంజీవ్ శ్రీ సాయి హాస్పిటల్ తరుపున బుధవారం పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ విద్యతో పాటుగా క్రీడల్లో రాణించి గాంధారికి మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు.

మహాధర్నా వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మహమ్మద్‌నగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): సీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్లను బుధవారం మహమ్మద్‌నగర్‌లో పీఆర్‌టీయూ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పీఆర్టఈయూ పప్రతినిధులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు కలకొండ నారాయణ, ప్రధాన కార్యదర్శి వెంకట రాంరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటరమణ, రాష్ట్ర కార్యదర్శి నగేష్, మండల అసోసియేట్ అధ్యక్షులు పండరి, ప్రతినిధులు భద్రయ్య, స్వరూప, వినోద, శోభ, మేఘన, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయండి



గిద్దలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

జుక్కల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలంలో వివిధ గ్రామాలలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి నిర్మాణం పనులను వేగవంతం అయ్యే విధంగా చూడాలని ఆయన అన్నారు. లబ్ధిదారులు నిర్మాణం చేపట్టుకున్న వారికి బిల్లులు సకాలంలో ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మహిళా సంఘాలు ఉన్న లబ్ధిదారులను గుర్తించి శ్రీనిధి రుణాల ద్వారా లక్ష రూపాయలు రుణం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎంపీఓ రాము పాల్గొన్నారు.

రామారెడ్డి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ మహిళ నిర్మాణ పనులను సక్రమంగా నిర్మించి లబ్ధి పొందాలని రామారెడ్డి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ భాస్కరన్ పేర్కొన్నారు. రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రజా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మించే మేస్త్రీలు లబ్ధిదారులకు ఇలాంటి అవకతవకలు జరగకుండా వ్యవహరించాలని పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి ఎంపీడీవో కె. నాగేశ్వర్, మండల పంచాయతీ అధికారి ఏలేటి తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, రాజకీయ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: బాన్సువాడ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను బుధవారం డీఎల్‌పీవో సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్దిదారులకు సూచించారు. లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అవినాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దిన నేత రాజీవ్



రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడటౌన్, ఆగష్టు 20 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ కాంగ్రెస్ శ్రేణులు బుధవారం పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళుర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ సాంకేతిక రంగానికి రాజీవ్‌గాంధీ విశేష కృషి చేశారని గుర్తు చేశారు. నేటి యువతకు ఆయన స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మెన్ జంగం గంగాధర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖాలెక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి , సీనియర్ నాయకులు ఏజాస్, నార్ల రవీందర్, గోపాల్‌రెడ్డి, నార్ల సురేష్ , అజీం , శాహబ్ , హకీం తదితరులున్నారు.

తాడ్వాయి: తాడ్వాయి మండలం కేంద్రంలో భారత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనను ఘన నివాళులు అర్పించారు. భారతదేశాన్ని ప్రపంచంతో పోటీపడేలా చేసి భారత ఆర్థిక వ్యవస్థ ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహానేతగా భారతదేశ యువతకు ఆదర్శకునిగా ఆయనను అభివర్ణించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి షౌకత్ అలీ, మండల ఉపాధ్యక్షులు రాజీవ్ కుమార్, యూత్ అధ్యక్షులు అఖిల్ రావు, మాజీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ , పట్టణ అధ్యక్షులు మెట్టు చంద్రం, కంది విఠల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మద్నూర్: నవ భారత నిర్మాత,మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి మద్నూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర సాయిలు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశాన్ని ప్రపంచంతో పోటీ పడేలా మార్చిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. యువతరాన్ని రాజకీయాల్లో ప్రోత్సహించాలని ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించడం ఆయన చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, మార్కెట్ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, నాయకులు హనుమాన్లు స్వామి, గంగాధర్, బండి హనుమాన్లు, కుశాల్, కొండ గంగాధర్, బండి గోపి, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు యువత ఆయన ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి గయాజోద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, నాగం శంకరయ్య, చెన్న లక్ష్మణ్, బిట్ల సురేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్‌లో బోనాలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

మద్నూర్‌లో బోనాల సందడి

మద్నూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : నేటి సమాజానికి పనికి వచ్చే విధంగా పవిత్ర గ్రంథమైన రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మద్నూర్ మండల కేంద్రంలో భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి మహర్షి ఆలయంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి శిఖర ప్రతిష్టాపన చేశారు. ముందుగా ఆయా గ్రామాల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తులు మహిళలు బోనాలతో పాటు వాల్మీకి మహర్షి విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ ప్రాంగణంలో యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అనంతరం ఆలయం పై శిఖర ప్రతిష్టాపన స్వామీజీల చేత చేశారు. మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి ఆలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం గురించి భక్తులకు తెలిపారు. వాల్మీకి మహర్షి దూరదృష్టితో నారద మహర్షి ఆలోచనతో రామాయణాన్ని లిఖిచ్చినట్లు గుర్తు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంజప్ చందర్, కలూరి అశోక్, నాందేవ్ మేస్త్రి, సంతోష్ మేస్త్రి, రాహుల్, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డీవో

ఎల్లారెడ్డి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలను బుధవారం ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థ సింహారెడ్డి మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల ఆవరణ, లైబ్రరీ, కిచెన్, కార్యాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బందికి సూచించారు. ఆయనతో పాటు తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు

లింగంపేట, అగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని మెంగారం బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు మార్గం సాయిలు, గ్రామ యూత్ నాయకుడు భూమేష్‌లు బుధవారం ఎమ్మెల్యే మదన్‌మోహన్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. మదన్‌మోహన్ చేస్తున్న అభివృద్ధి పనులలో భాగస్వామ్యమయ్యేందుకు పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ దశరథ్, నాగేష్ ఉన్నారు.



బీర్కూర్ హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ముగిసిన హరినామ సప్తాహం

బీర్కూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ హనుమాన్ ఆలయంలో గత వారం రోజులుగా అఖండ హరినామ సప్తహ కార్యక్రమం జరుగుతుంది. ఇదిలా ఉండగా బుధవారం అఖండ హరినామ సప్తాహ ముగిసింది. సప్తహ కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు ఆలయంలో వార్కరీలు హరినామ సంకీర్తనలతో భజనలు చేశారు. ముగింపు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏరాజ్కటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్కారీలు, భక్తులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ పోస్టర్ల ఆవిష్కరణ

ఎల్లారెడ్డి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉపాధ్యాయ పిఆర్‌టియు సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల విద్యాశాఖ అధికారి లింగాపురం రాజులు, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు పట్లోల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వినయ్, రాష్ట్ర సహాధ్యక్షులు కృష్ణమూర్తి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసి రామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు షాకీర్, మహేష్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, శివ నరసింహారావు, సత్యనారాయణ, విగ్నేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రావణ్

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మండలంలోని విఠల్‌వాడీ తాండకు చెందిన జాదవ్ శ్రావణ్ నియమితులయ్యారు. మంగళవారం హైదరబాద్ నగరంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ శ్రావణ్‌కు నియామక పత్రం అందజేశారు. దీంతో పాటుగానే తలాబ్‌తాండకు చెందిన జాదవ్ గణపతిని కామారెడ్డి జిల్లా ఎల్‌హెచ్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన శ్రావణ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన గణపతిలు మాట్లాడతు రాష్ట్రంలో వెనుకబడిన జుక్కల్ నియోజక వర్గం నుండి తమ సేవలను గుర్తించి కార్యవర్గంలో చోటు కల్పించడం ఆనందంగా ఉందని, లంబాడాల సమస్యల సాధన కోసం రాష్ట్ర కమిటీతో కలిసి పనిచేస్తామని తెలిపారు.

ఉత్సవ కమిటీలు.. జర జాగ్రత్త!

(5వ పేజీ తరువాయి)

నీరు, అగ్ని నిరోధక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి

- మండపాల నిర్వాహకులు అత్యవసర సేవల నిమిత్తం 100,101,108 నెంబర్లను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలి.
- పోలీసు, అగ్నిమాపక, విద్యుత్, వైద్యాధికారి సెల్ నెంబర్లను ఉంచుకోవాలిజాగ్రత్త చర్యలు పాటించాలి
- తరలింపు మార్గంతో పాటు, మండపాల వద్ద విద్యుత్ తీగల పరిస్థితిని గమనించి జాగ్రత్తగా వ్యవహరించాలి
- విగ్రహం బరువు అధికంగా ఉంటే క్రేన్ సహాయంతో కిందికి దించాలి
- విగ్రహాలను తీసుకవచ్చే సమయంతో పాటు నిమజ్జనానికి తరలించే సమయంలో బాలలు వెంట ఉండకుండా చూసుకోవాలి
- మండపాల్లో విద్యుత్ ప్రమాదాలకు తావు లేకుండా వైర్లను బిగించుకోవాలి
- మండపాల సమీపంలో టపాసులను పేల్చడం చేయరాదు. పెట్రోల్, కిరోసిన్, గ్యాస్ సిలిండర్లను ఎలాంటి పరిస్థితుల్లోనూ మండపాల వద్ద ఉంచరాదు.

జలసిరులు

(5వ పేజీ తరువాయి)

ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల్లోని సుమారు 17 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్ట్ పోచారం. గాంధారి, తాడ్వాయి, లింగంపేట మండలాల్లో కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతుండడం, అటవీప్రాంతాల్లోని పాయల ద్వారా వరద నీరు పోచారం ప్రాజెక్ట్‌లోకి భారీగా వచ్చి చేరుతోంది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న ఎడతెరపులేని వర్షాలకు లింగంపేట పెద్ద చెరువు, తాడ్వాయిలోకి భీమేశ్వరం వాగు ఉధృతంగా ప్రవహిస్తూ పోచారంలోకి చేరాయి. దీంతో ఈ ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో అలుగు దూకుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి సామర్థ్యం 1.820 టీఎంసీలు పూర్తిగా నిండడంతో ప్రాజెక్ట్‌లోకి 4564 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది. వచ్చిన నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ నిండి అలుగు దూకుతుండడంతో అందాలు చూసేందుకు పర్యాటకులు క్యూకడుతున్నారు. దీంతో ప్రాజెక్ట్‌ల వద్ద పర్యాటకుల సందడి నెలకొంటుంది.

మత్తడి దూకుతున్న సింగీతం.. కళ్యాణి నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

నిజాంసాగర్, ఎల్లారెడ్డి మండలాల్లోని సింగీతం, కళ్యాణి రిజర్వాయర్‌లు సైతం నిండడంతో జలకళను సంతరించుకున్నాయి. ఈ రిజర్వాయర్‌లు పూర్తిస్థాయిలో నిండడంతో గేట్లు ఎత్తి నిజాంసాగర్ వరదకాలువలోకి నీటిని వదులుతున్నారు. సింగీతం రిజర్వాయర్ 416 అడుగులు కాగా పూర్తిస్థాయిలో నిండుకుంది. ఈ రిజర్వాయర్‌లోకి 4760 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది. వచ్చిన నీటిని గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ నిండుకోవడంతో మత్తడి దూకుతుండడం చూడచక్కనిగా మారింది. అదేవిధంగా కళ్యాణి ప్రాజెక్ట్ సామర్థ్యం 408 అడుగులు కాగా ఈ ప్రాజెక్ట్ సైతం పూర్తిగా నిండుకుంది. ఇందులోకి 488 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది. రిజర్వాయర్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. అదేవిధంగా కామారెడ్డి పెద్ద చెరువు సైతం పూర్తిగా నిండుకోవడం అలుగుదూకుతుండడంతో ఆ అందాలను చూసేందుకు పట్టణ ప్రజలు క్యూకడుతున్నారు. ఇలా జిల్లాలో ప్రధాన ప్రాజెక్ట్‌లతో పాటు చెరువులు నిండుకోవడంతో రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తుంది.

ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలి

● ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్

బాన్సువాడ టౌన్, ఆగష్టు 20 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ అన్నారు. బుధవారం ఆయన బాన్సువాడ ఆర్టీసీ డిపో సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థ ఆదాయాన్ని పెంచే మార్గాలు , ఖర్చులను తగ్గించే చర్యలపై సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేశారు. ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలన్నారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జ్యోత్స్న , డిప్యూటీ రీజనల్ మేనేజర్ మధుసూదన్, డిపో మేనేజర్ సరితాదేవి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం

పెద్ద కొడప్‌గల్, ఆగష్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారం తాండ, అంజనీ తాండలో ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభం కానున్నట్లు మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ రెండు గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 4 సంవత్సరాలు పైబడిన చిన్నారుల కోసం ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభం చేస్తున్నామని తెలిపారు. ఈ గ్రామాల్లోని తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ ఉపాధ్యాయులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

రామారెడ్డి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ 1న ఇందిరా పార్కు వద్ద సీపీఎస్ విధానాన్ని రద్దు కోరుతూ మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పీఆర్టీయూ టిఎస్ ధర్నా చేపడుతున్నట్లు మండల శాఖ అధ్యక్షుడు రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ధర్నా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకం కాబడిన ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎస్ రద్దు చేసే వరకు నిరసన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సెప్టెంబర్ 1న ఇందిరాపార్కు హైదరాబాద్ నందు ఏర్పాటు చేసిన మహా ధర్నాకు ఉద్యోగ ఉపాధ్యాయులందరూ విధిగా పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలియజేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రామారెడ్డి స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, సురేష్ బాబు, గోపాల రావు, రాష్ట్ర నాయకులు సేట్యా నాయక్, బాలరాజు, బాలకిషన్, శ్రీనివాస్, విష్ణువర్ధన్, కృష్ణమోహన్, లతా, పద్మావతి, నాగరాణి, లావణ్య, రాణి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని లింక్‌లు ఓపెన్ చేయొద్దు



సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పెద్ద కొడప్‌గల్, ఆగష్టు 20 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింక్‌లను పోన్లలో ఓపెన్ చేయరాదని పెద్ద కొడప్‌గల్ హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య ప్రజలకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్గించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతు వివిధ గ్రూపులలో గుర్తుతెలియని వ్యక్తులు ఏపికె ఫైల్స్ పంపుతుంటారని వాటిని ఓపెన్ చేసి డబ్బులు పోగొట్టుకోరాదని సూచించారు. దీంతో పాటుగానే వివిధ బ్యాంకుల నుండి మాట్లాడుతున్నామని ఓటిపిలు చెప్పాలని ఎవరూ సూచించిన ఓటిపిలు చెప్పరాదన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జైపాల్ రెడ్డి, జైల్‌సింగ్, లాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పంటలు పండించే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

● మండల వ్యవసాయ అధికారి భానుశ్రీ

రామారెడ్డి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేటాయించిందని పంటలు సాగు చేసే ముందు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు, పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయ అధికారి భానుశ్రీ పేర్కొన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో అన్నారం, పోసానిపేట్ గ్రామాల్లో రైతు వేదిక కార్యాలయంల్లో మంగళవారం రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతు నేస్తం కార్యక్రమానికి విచ్చేసిన రైతు సోదరులకు పురుగుమందులు షి లింద్ర నాశకాలు వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నానో యూరియా వాడటం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించారు. సరైన మోతాదులో వాడటం వలన పంటకు పర్యావరణానికి హాని జరగకుండా చూడవచ్చని, వాడిన తర్వాత మిగిలిన మందు లేదా ప్యాకెట్లు పిల్లలు మరియు జంతువులకు దూరంగా ఉంచాలని సూచించారు. రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుంది దీని వలన రవాణా, నిలువ ఖర్చులు కూడా ఆదా చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్, రాకేష్, తదితరులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- వార్-2
ప్రియ 35- మహావతర్ నరసింహ
దర్శన్- వార్-2

బాన్సువాడ

మహేశ్వరి	వార్ 2
వెంకటేశ్వర	కూలీ

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.220	రూ.230
విత్‌స్కిన్	రూ.270	రూ.280
స్కిన్‌లెస్	రూ. 290	రూ.300